www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 205 | బుధవారం | 18 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం

## సర్పంచుల ఆత్మహత్యలకు, బిఆర్ఎస్ ప్రభుత్వం కారణం.



3

### కువైట్‌లో 21 నుంచి ప్రధాని

## మోదీ పర్యటన..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కువైట్ ఆహ్వానం మేరకు డిసెంబర్ 21వ తేదీ నుంచి రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్రమోదీ ఆ దేశంలో పర్యటిస్తారు. కువైట్ అమీర్ షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబా, క్రౌన్ ప్రిన్స్ షేక్ 2

## శబరిమలలో ఫ్లైవోవర్ పైనుంచి దూకిన భక్తుడు



తొలిఅడుగు డెస్క్ : శబరి కొండపైగల అయ్యప్ప దేవస్థానంలో అపశృతి చోటుచేసుకుంది. ఓ 40 ఏళ్ల భక్తుడు ఉన్నట్టుండి ఫ్లైవోవర్ పైనుంచి కిందకు దూకాడు. ఈ ఘటనలో అతని కాలు, చెయ్యి విరిగింది. దాంతో అతడిని హుటాహుటిన దేవస్థానంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పంపా




## నిర్లక్ష్యం వల్లే

# తొక్కిసలాట

- సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసు
- మీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయొద్దు?
- ఓ కుటుంబం చిన్నాభిన్నమైంది
- పుష్ప సినిమా లాభాల్లో 10% శ్రీతేజ కుటుంబానికి ఇవ్వాలి : తీన్మార్ మల్లన్న

తొలిఅడుగు, హైదరాబాద్ : పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా ఈ నెల 4న సంధ్య థియేటర్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆ థియేటర్ యాజమాన్యానికి నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందగా ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడి.. ఇంకా కోలుకోలేదు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగిందని, థియేటర్ లైసెన్సు ఎందుకు రద్దు చేయకూడదో తెల పాలని నోటీసులో పేర్కొన్నారు. పది రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రీమియర్ షోకు హీరో, హీ రోయిన్ రావొద్దని, వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని చిక్కడపల్లి పోలీసులు థియేటర్ యాజమాన్యానికి ముందుగానే తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. పక్కపక్కనే రెండు థియేటర్లు, ఆ ప్రాంతంలో రెస్టారెంట్లు ఉండడం వల్ల 2

### ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు

## కన్వీనర్లు




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలోని ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లు నియామకమయ్యారు. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి కన్వీనర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు సెట్‌లకు కన్వీనర్‌లను నియమించింది. యూనివర్సిటీ ఏ పరీక్ష నిర్వహించనున్నదో తెలిపింది. ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణకు 2

### తీరం వైపు దూసుకొస్తున్న

## అల్పపీడనం



2

తొలిఅడుగు, విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే

## మానవ సేవకు గొప్ప మార్గం!



తొలిఅడుగు, అమరావతి : వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా మానవాళిని సేవించే గొప్ప మార్గాన్ని ఎంచుకున్నారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎయిమ్స్ వైద్య విద్యార్థులను ప్రశంసించారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవాన్ని బుధవారం అక్కడి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. అనంతరం ప్రసంగిస్తూ.. ఏదైనా ఉన్నత విద్యా సంస్థ ప్రారంభమైన తర్వాత.. అందులోని మొదటి బ్యాచ్ సదరు సంస్థకు గుర్తింపు తీసుకొస్తారని అన్నారు. వైద్య రంగంలో, సమాజంలో, దేశ, విదేశాల్లో మంగళగిరి ఎయిమ్స్ మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థులే ఆ సంస్థకు 2

### సంచలనంగా మారిన సంధ్య థియేటర్

## కేసులో ఊహించని ట్విస్ట్




తొలిఅడుగు, హైదరాబాద్ : సంచలనంగా మారిన సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ తర్వాత మధ్యంతర బెయిల్ రావడంతో విడుదల చేశారు. బన్నీ బెయిల్ రద్దు కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని హైదరాబాద్ పోలీసులు నిర్ణయించారు. ఇదే సమయంలో కేసులో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. సంధ్యా థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షాక్ ఇచ్చారు. థియేటర్ లైసెన్స్ పై షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సంధ్య థియేటర్ నిర్వహణ లోపాలపై వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు పోలీసులు. ఒక మహిళ మరణానికి దారి 2

## చంద్రబాబును నిలదీసిన వైఎస్ షర్మిల



తొలిఅడుగు, అమరావతి : ఏపీ మాజీ సీఎం జగన్ తప్పు చేస్తే సెకీ ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేయలేదో చెప్పాలంటున్న వైసీపీ నేత విజయసాయి రెడ్డి వ్యాఖ్యకు ఏం సమాధానం చెబుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. మౌనంగా ఉంటున్నారంటే అదానీ ఒప్పందం అక్రమం కాదని ఒప్పుకున్నట్లేనా అని నిలదీశారు. సక్రమం కాబట్టే రద్దు చేయలేదని 2

## కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు



తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన 2

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# కువైట్‌లో 21 నుంచి ప్రధాని మోదీ పర్యటన..!

సబా అల్-ఖాలిద్, ప్రధాని అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ సబాహ్ తదితరులతో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా భారతీయ కమ్యూనిటీ సంఘాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ నెల 22న కువైట్ ఉన్నత అధికారులతో ఆయన అధికారికంగా చర్చించనున్నారు. కువైట్‌లో దాదాపు 10 లక్షలమంది భారతీయులు నివసిస్తున్నారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మోదీ పర్యటించని ఏకైక జీసీసీ సభ్య దేశం కువైట్. 1981లో కువైట్‌ను సందర్శించిన చివరి భారత ప్రధాని ఇందిరా గాంధీ. 43 ఏండ్ల విరామం తర్వాత కువైట్‌లో ప్రధాని స్థాయి పర్యటన జరుగుతోంది. భారతదేశం, కువైట్ మధ్య లోతైన చారిత్రక సంబంధాలు, వ్యూహాత్మక ప్రాముఖ్యత, బలమైన ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి. కువైట్ ఇంధన సహకారంలో ముఖ్యమైన భాగస్వామి మాత్రమే కాదు ఆ దేశ శ్రామికశక్తికి వెన్నెముకగా ఉండే పెద్ద భారతీయ ప్రవాస సమాజానికి కూడా ఆతిథ్యం ఇస్తున్నది.

# ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లు

మొదటిపేజీ తరువాయి సంబంధించిన తేదీలను త్వరలో విడుదల చేయనున్నట్లు పేర్కొంది. జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో ఈఏపీసెట్ జరగనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ డీన్ కుమార్‌ను నియమించింది. జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో ఈసెట్ నిర్వహించనున్నారు. పీజీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ అరుణకుమారికి బాధ్యతలు అప్పగించింది. ఐసెట్ నిర్వహణ బాధ్యతలు మహాత్మాగాంధీ వర్సిటీ చూసుకోనున్నది. ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ అలువల రవి నియామకయ్యారు. ఈసెట్‌ను ఉస్మానియా వర్సిటీ నిర్వహిస్తుంది. ఈ సెట్‌కు కన్వీనర్‌గా ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించింది. లాసెట్, పీజీఎల్‌సెట్ ఉస్మానియా వర్సిటీ ఆధ్వర్యంలో జరుగనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ విజయలక్ష్మిని ఉన్నత విద్యామండలి నియమించింది. కాకతీయ వర్సిటీ ఆధ్వర్యంలో ఎడ్‌సెట్ నిర్వహిస్తారు. ఇక కన్వీనర్‌గా ప్రొఫెసర్ బీ వెంకట్రాంరెడ్డి నియమించినట్లు పేర్కొంది. అలాగే, పీఈసెట్ పాలమూరు వర్సిటీ నిర్వహించనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్‌కు బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వుల్లో ఉన్నత విద్యామండలి వివరించింది.

# తీరం వైపు దూసుకొస్తున్న అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం తమిళనాడు తీరం వైపు పశ్చిమ వాయువ్య దిశగా అల్పపీడనం కదులుతోందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో ఏపీలో ముఖ్యంగా కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ (మంగళవారం) నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు(బుధవారం) రోజు నెల్లూరు, తిరుపతి, కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ఒకట్రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే బుధవారం నాడు కృష్ణ, బాపట్ల, ప్రకాశం, విజయనగరం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ వర్షాలు మూడ్రోజులపాటు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది.

# శబరిమలలో ఫ్లైఓవర్ పైనుంచి దూకిన భక్తుడు

మొదటిపేజీ తరువాయి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి వైద్యుల సూచన మేరకు మరిన్ని వైద్య పరీక్షలు చేయించేందుకు కొట్టాయంలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలిస్తుండగా గుండెపోటు వచ్చి అతడు మరణించాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. మృతుడు కర్ణాటకలోని రామనగర జిల్లాకు చెందిన కుమార్‌గా గుర్తించారు. నిందితుడికి మానసిక వైకల్యం ఏమైనా ఉందా అనే కోణంలో ఎంక్వైరీ చేస్తున్నారు.

# చంద్రబాబును నిలదీసిన వైఎస్ షర్మిల

మొదటిపేజీ తరువాయి చెప్పకనే చెబుతున్నారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయం తప్పా.. మీ ఆరోపణల్లో నిజం లేదంటారా అని చంద్రబాబును షర్మిల ప్రశ్నించారు. పోనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది కూడా అంత తూచ్ కిందనేనా అని అడిగారు. అదానీ జగన్‌నే కాదు మిమ్మల్ని కూడా కొన్నారని చెబుతారా ? ముడుపులు వాళ్ళకేనా.. మీకు అందాయనే నిజం అంగీకరిస్తున్నారా ? అందుకేనా ని పంజరంలో బంధించారని నిలదీశారు. ఇందుకేనా అదానీపై ఒక్క మాట కూడా లేదు ? ఇదేనా బాబు గారు మీ 40 ఏళ్ల రాజకీయం అని అడిగారు. రూ.1750 కోట్ల లంచాలు తీసుకొని, రాష్ట్ర ప్రజల నెత్తిన 1.50 లక్షల కోట్ల భారం వేసి, అదానీకి మేలు చేసే డీల్ పై మీరు మౌనంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉద్యమాన్ని ఆపదని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, న్యాయబద్ధంగా కోర్టు మెట్లు ఎక్కడానికి కూడా మేము సిద్ధమని తెలిపారు. ఇప్పటికైనా డీల్ రద్దు చేసి.. 1750 కోట్ల ముడుపుల పై దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సంధ్య థియేటర్ ఇక గతమేనా

మొదటిపేజీ తరువాయి తీసిన ఘటనపై సినిమాటోగ్రాఫ్ లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని అడిగారు. 10 రోజుల్లోపు వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. సంధ్య 70ఎంఎంతో పాటు సంధ్య 35ఎంఎం థియేటర్లు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. వీటి ఎంట్రీ, ఎగ్జిట్ కూడా ఒకే వైపు ఉన్నాయి. ఎంట్రీ, ఎగ్జిట్‌లను సూచించే సరైన సైన్ బోర్డులు లేవు. దీంతో పాటు థియేటర్ నిర్వహణలో పలు లోపాలను గమనించారు పోలీసులు. తాజా నోటీసులతో థియేటర్ క్లోజేనా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట

రద్దీ ఎక్కువగా ఉంటుందని, శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని చెప్పినా థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అల్లు అర్జున్ ఓపెన్ టాప వాహనంలో అభివాదం చేసుకుంటూ రావడంతో తొక్కిసలాట జరిగి.. ఓ కుటుం బం చిన్నాభిన్నమైందని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ప్రభుత్వం తరఫున సీపీ ఆనంద్.. ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా, సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్‌తో కలిసి మంగళవారం కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. వైద్యులతో మాట్లాడారు. అనంతరం క్రిస్టీనా మాట్లాడుతూ శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, చికిత్సకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామని చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామన్నారు.

శ్రీతేజకు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)లోనే వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నామని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులు చేతన్ ఆర్.ముందాడ, విష్ణు తేజ్‌పూడి తెలిపారు. మంగళవారం సాయంత్రం హెల్త్ బులెటిన్‌ను విడు దల చేశారు. శ్రీతేజకు ఇంతకుముందు అడపాదడపా





జ్వరం వస్తుండేదని, ఇప్పుడు రావడంలేదని పేర్కొ న్నారు. అతని వైటల్ పారామిటర్స్ స్థిరంగా ఉన్నా యని, ట్యూబ్ ద్వారా ఆహారం బాగానే తీసుకుంటు న్నాడని వివరించారు. కాగా, పుష్ప సినిమా లాభాల్లో 10% శ్రీతేజ కుటుంబానికి ఇవ్వాలని ఎమ్మెల్సీ తీన్మా ర్ మల్లన్న డిమాండ్ చేశారు. శ్రీతేజ ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి వచ్చిన ఆయన మీడియాతో మా ట్లాడుతూ భవిష్యత్తులో ప్రీమియర్ షోలకు అనుమ తివ్వొద్దని శాసనమండలిలో చర్చిస్తానన్నారు. మరో వైపు.. జనసేన పార్టీకి అల్లు అర్జున్ ఎంతో నష్టం చేశారని సినీ దర్శకుడు వారణాసి సూర్య ఆరోపించా రు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలా టలో ఒక మహిళ మృతిచెందినా, ఆమె కుమారుడు ఐసీయూలో చికిత్స పొందుతున్నా వారి కుటుంబాన్ని అల్లు అర్జున్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

మొదటిపేజీ తరువాయి జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు. కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు. అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు.

## వైద్య వృత్తి..మానవ సేవకు గొప్ప మార్గం!

బ్రాండ్ అంబాసిడర్లని ఆమె కొనియాడారు. విజయం, గౌరవం సాధించడానికి.. సేవ, అభ్యాసం, పరిశోధన అనే మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని సూచించారు. కీర్తి, అదృష్టంలో కీర్తికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, దానినే ఎంచుకోవాలని చెప్పారు. భారతీయ వైద్యులు తమ ప్రతిభ, కృషితో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో అగ్రగాములుగా నిలిచారని గుర్తుచేశారు. మన దేశంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడానికి ఇతర దేశాల ప్రజలు భారతదేశాన్ని సందర్శిస్తున్నారని తెలిపారు. ఇండియా ప్రపంచంలో మెడికల్ టూరిజానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ఇందులో వైద్యులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.

# సర్పంచుల ఆత్మహత్యలకు, బిఆర్ఎస్ ప్రభుత్వం కారణం.

- దొంగే దొంగ అన్నట్టు ఉన్నది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం.
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 17 : అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి సర్పంచులకు బిల్లులు ఇవ్వక సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన సర్పంచుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొన్నింటిని విడుదల చేసిందని, మరికొన్నింటినీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ రోజు గురుకుల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అధికారం కోల్పోయి సంవత్సరం కాగానే వారికి గురుకులాలలో ఉన్న సమస్యలను కనబడుతున్నాయి అంటే పది సంవత్సరాలలో గురుకుల హాస్టల్ కు మరియు పాఠశాలలకు ఏమి చేసింది లేదని వారే ఒప్పుకున్నట్టు అయిందని తెలిపారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క పాట తోటి, ఆట తోటి తెలంగాణ ప్రజలను, యువకులను చైతన్య పరిచిన గద్దర్ కి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్మెంట్ కోసం అప్పుడున్న ప్రజాభవన్ దగ్గర గంటల తరబడి ఎండలు నిరీక్షణ చేసి వెనుతిరిగితే మీరు మంత్రిగా ఉండి గద్దర్ కి అపాయింట్మెంట్ ఇప్పించలేని హరీష్ రావు తెలంగాణకు ప్రజలకు సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు. ఈ రోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణ కోసం కష్టపడ్డ కవులును, కళాకారులను గుర్తిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాలు మెదక్ ఎంపీగా ఉండి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధిని గాలికి వదిలేసి ఎంపీ నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్ కి తరలించి దుబ్బాకకు అన్యాయం చేసి ఈ రోజు దుబ్బాక రోడ్ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. దుబ్బాక అభివృద్ధికి మీరు చేసింది ఏమీ లేదని తెలిపారు.మీరు అధికారంలో ఉండగా విద్య వ్యవస్థను గాని, సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయం గాని మరియు తెలంగాణ యుద్ధనౌక గద్దర్ ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.అధికారం పోగానే ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని కానీ ప్రజలు ఎప్పుడూ అమాయకులు కారు అని హరీష్ రావు, ప్రభాకర్ రెడ్డి గమనించాలని తెలిపారు. దొంగే దొంగ అన్నట్లు ఉన్నది కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు వ్యవహారం అని తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, ఎమ్మా ఆంజనేయులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

– సాదుల పవన్ కుమార్



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 17 : తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు జరుగుతోందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు నంగునూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ వేశారనీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైనవారిని ఎంపిక చేశారని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో 20 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేయాలని రేవంతన్న సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోందనీ, ఈ మేరకు ఏడాది 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందనీ, ఆ యాప్ ద్వారా అర్హులను గుర్తిస్తున్నామని వెల్లడించారు. పేదల్లోనూ అతి పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన డేటాను యాప్ ద్వారా సేకరించి, ఆ సమాచారంతోనే బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఉంటుందని అన్నారు. దరఖాస్తుదారులు మరణించి ఉంటే వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, తమకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందో లేదో అనే అపోహ పెట్టుకోవద్దని పవన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. చంద్రకళ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు శ్రీమతి తుపాకుల లావణ్య, , దాసరి కిషన్, మరియు గ్రామపంచాయతీ కారోబార్ అశోక్ దరఖాస్తుదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మూడు లక్షల ఎల్ఓసి అందజేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 17 : అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ వైద్య ఖర్చులకోసం మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి చేతుల మీదుగా అందియడం జరిగిందని బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు.

ఉమ్మడి కొండపాక మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మ్యారమైన రజిత అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటుంది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు ఇబ్బంది ఉండడంతో బారాస ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ను వారు సంప్రదించగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సహకారంతో మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి చేతుల మీదుగా వారి భర్తకు మ్యారమైన మల్లేశంకు మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మ్యారమైన మల్లేశం మాట్లాడుతూ తన భార్య వైద్య ఖర్చులకోసం 300000 ఎల్ఓసికి సహకరించిన బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కు మరియు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 ఆర్థిక సాయం

– మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 17 : కడ్తాల్ మండలం సాలార్పూర్ గ్రామానికి చెందిన నేనవత్ చంద్రు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ చంద్రు కుటుంబ సభ్యులను పరామర్శించి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ సాయిలు నాయకులు బాబా జైపాల్ చందు జగన్ గోపాల్ ప్రకాష్ మల్లేష్ హైదర్ రాజు శ్రీశైలం పకీర రాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 17 : భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యశాలలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ అభాయ్ పాటిల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల అధికారి శ్రీ యేడల లక్ష్మి నారాయణతో పాల్గొన్న,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి జంగయ్య యాదవ్ మృతి:



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 17 : తలకొండపల్లి మండలం వారి స్వగ్రామం వెల్జాల్లో నిర్వహించిన దహన సంస్కారాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ ఛైర్మెన్ యాట నర్సింహ,మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, కేశంపేట్ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ లు దశరథ్ నాయక్,పత్యనాయక్,మండల పార్టీ అధ్యక్షుడు. కుమ్మరి శంకర్ ,నాయకులు వెంకట్ రెడ్డి,కూన రవి, అర్జున్ రావు, మనోహర్ రెడ్డి,బోస్ వెంకటయ్య,లింగం గౌడ్,విజయ్ రెడ్డి,బాల కుమార్ గౌడ్,మోహన్ లాల్,నరేందర్ గౌడ్,ఆయా గ్రామ మాజీ సర్పంచ్ లు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 17 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన బంగరిగళ్ల యాదయ్య ఆదివారం మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ %ఢ% తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయము అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ గారు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000/- రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీ సర్పంచులు బేగరి రాములు, గంజి శ్రీనివాసులు,%దీ=ూ% పార్టీ గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి,కటికెల మల్లేష్ యాదవ్, బంగరిగల్ల ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్, జగదాంబ ఆలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వార విరాళం:

– ట్రస్ట్ చైర్మన్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 17 : కడ్తాల్ మండలంలోని సలార్ పూర్ గ్రామంలో సేవాలాల్, జగదాంబ ఆలయానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 40,000 విరాళాన్ని అందించింది. ఆలయ ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం కోసం బోర్ మోటార్, పంప్ సెట్ లను ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ట్రస్ట్ మంచినీటి సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించింది. దైవభక్తితో ఏ పని చేసినా అందులో విజయం సాధిస్తామని ట్రస్ట్ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలీ పంతు మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్ సాయిలు నాయకులు బాబా ప్రకాష్ పకీర చందు జగన్ గోపాల్ మల్లేష్ రాజు దసరు హైదర్ శ్రీశైలం శ్రీను రాములు హైదర్ జేమ్లా రవి కిమ్మ కార్దియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఓబీసీ

– సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 17 : చిన్నకోడూరు మండలం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది అదే విధంగా పిల్లలకు నాణ్యమైన భోజనం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిందిగా పాఠశాల హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డి గారికి విమర్శించడం జరిగింది అదేవిధంగా మధ్యాహ్న భోజనం మన పాఠశాలలో మెరుగైన భోజనాన్ని అందించాలని మరియు తాగునీరు గాని ఎలాంటివి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు పాఠశాల విషయంలో జాగ్రత్తలు వహించి పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని ఆయన సూచించారు అదేవిధంగా పాఠశాల పిల్లలతో వారి మధ్యాహ్న భోజనం గురించి పిల్లలతో చర్చించి భోజనం రుచికరంగా ఉందా లేదా అని పిల్లలతో అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోనేటి కరుణాకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రాతో కోరమాండల్ జట్టు

హైదరాబాద్, తొలిఅడుగు డెస్క్ : ప్రముఖ ఎరువులు తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్..డ్రోన్ ద్వారా పిచికారీ సేవలను మరిన్ని రాష్ట్రాలకు విస్తరించడానికి మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూపునకు చెందిన కృష్-ఈ తో జట్టుకట్టింది. వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా పురుగుల మందు పిచికారీ చేసుకోవడానికి వీలుపడనున్నది. ప్రస్తుతం ఈ సేవలు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ అధికారి అమీర్ అల్వీ తెలిపారు.

# 650 సంవత్సరాల చరిత్ర కలిగిన విశిష్ట పుణ్యక్షేత్రం దత్తాలయ్య గుట్ట

– ప్రస్తుత మధుర గ్రామంగ

తొలి అడుగు, హత్నూర, డిసెంబర్ 17 : మండలంలో మధుర గ్రామంలో దత్తాత్రేయ పుణ్యక్షేత్రం అత్రి మహాముని అనసూయ దేవి సుపుత్రుడు దత్తాత్రేయుడు తిరునతీతులు స్మరణ మాత్రము చేతనే దర్శనం ఇచ్చే దయామూర్తి దుర్వాస మహాముని శాపం అంబారీసుడికి తగలకుండా ఉండుటకు సాక్షాత్తు విష్ణుమూర్తి ఆ శాపమునకు భరిస్తూ బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపంలో అవతరించిన అవధూతయే దత్తాత్రేయుడు ఉదయం గంగా నదిలో స్నానం మధ్యాహ్నం గానుగాపురం లో దత్తాత్రేద్రంలో భిక్ష కమలాపురంలో సాయంకాలం సవ్యద్వి పర్వతంలో తపస్సు రాత్రి శక్తి పీఠాల్లో సంచారం నిద్ర ఇలా దత్తుడు ఎచట లభిస్తాడో చెప్పడం కష్టతరం అందరి దేవతల ఒక చోట ఉండేవాడు కాడు దత్తుడు కనుక దత్తుడిని ప్రసన్నం చేసుకోవాలంటే చాలా నియమాలను పాటించవలెను అవమానాలను సన్మానాలుగా సిత్కారములను సత్కారంలుగా స్వీకరించేవాడు ఈసా అసూయ ఆరి షెడ్గర్లను దూరంగా ఉంచితే దత్తుడు కరుణిస్తాడు భారతదేశంలో నిగూఢమైన దత్తాక్షేత్రాల్లో ఎన్నో కలవు వార్దు విషెస్లను అతి దుర్లభం ఇంతటి తబశక్తి కలిగి ఉండే దత్తక్షేత్రంలో ఆయనను దర్శించడం కష్టతరం తెలంగాణ రాష్ట్రంలో నిగూఢంగా నిరామాయంగా పకృతి చే ఆచరించబడిన చిత్రం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలో మధుర గ్రామ శివారులో దత్తాత్రేయుల వారు స్వయంగా వెలిశారు. ప్రస్తుతం ఇది దత్తాలయ్య గుట్టగా విరాజుల్లుతుంది.స్వయంభుగా వెలిసి సుమారు 650 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ చిత్రంలో ఓంకార శబ్దం ప్రతిరోజు రాత్రి రెండు గంటల నుండి మూడు గంటల మధ్యలో వినబడుతుంది ఇచ్చట శ్రీ చక్రం ఏకపాద ముద్రలు దక్షిణావృత శంఖం కూర్మం తాంబేలు ముద్రలు మూడు ముఖాలు ఛాయా రూపంగా దర్శమిస్తాయి ఈ క్షేత్రమును అత్యంత రహస్యమైన తపోభూమిగా శ్రీ నరసింహ సరస్వతి స్వామి వారు గుర్తించి పుష్కరకాలం 12 సంవత్సరాలు తపం ఆచరించినారు ఆ ప్రదేశము మందిరేకము అనే క్షేత్రంగా గురు చరిత్ర చెప్పబడింది ఈ క్షేత్రంలో నామధారకుల వారు తమ ఆచరించి సిద్ధి పొందిన విషయం కూడా గుర్తుగానే ఉన్నది ఇంతటి ప్రాచీనమైన ఈ పుణ్యక్షేత్రంలో ప్రతి దత్త జయంతి మార్గశిర పౌర్ణమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు ఈ చక్రంతో కూడుకున్న ఈ క్షేత్రంలో విశేష చెంది హోమాలు చతుర్విధ పారాయణాలు గురు చరిత్ర పారాయణాలు శ్రీ దత్త మూలమంత్ర ఆహ్వానములో నిర్వహించనున్నారు నిరంతరము ఏడు రోజులు అన్న ప్రసాద వితరణ కలదు దత్తుడు దత్త క్షేత్రాలలో మధ్యాహ్న సమయంలో ఏదో ఒక రూపంలో భిక్షకు వస్తాడని పెద్దలు చెబుతారు కావున ఇచ్చట నిరంతర అన్నదానము జరుగును ఈ సమయంలో అన్నదానంలో పాల్గొనడం విశేషం ఆరోకూర వసతులతో ఆదాయ వనరుల సరిగా లేకున్నాను వైభోగమేతంగా విరజిల్లుతున్న దత్త స్థలంలో ఈ సంవత్సరము అనగా డిసెంబర్ 7 20024 నుండి 17 డిసెంబర్ దత్త జయంతి వరకు భారీ ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు ఈ మహత్కార్యం లో ప్రతి ఒక్కరు బాగా స్వాములయి స్వామి ఉత్సవాలను దిగ్విజయం చేయాలని. ఈరోజు మధుర గ్రామంలోని దత్తశాల క్షేత్రంలోని ఎమ్మార్వో ఆధ్వర్యంలో 30 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ భూమి పూజ దాత బ్రాహ్మణగూడ గ్రామస్తులు లింగం గౌడ్ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ ఆలయ చైత్రాధిపతి సభాపతి శర్మ తెలిపారు.



# లగచర్ల రైతులు భూములు ఇవ్వకపోవడమే వారు చేసిన పాపమా:

- ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్
- దుర్మార్గుల పాలనలో తెలంగాణ రైతాంగం నలిగిపోతుంది

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 17 : కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కే.టి.ఆర్ గారి పిలుపు మేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా కాదు కదా రైతులకే భరోసా లేదని మండిపడ్డారు. లగచర్ల రైతులపై రేవంత్ సర్కార్ క్రూరంగా కర్కషంగా ప్రవర్తిస్తుందని ఫైరయ్యారు. లగచర్లలో జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతులు పరిశీలిస్తున్నారని సమయం వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి రైతన్న సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా రైతులపై కక్ష కట్టిన రేవంత్ సర్కార్ వెంటనే వారిని విడుదల చేసి వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ వీరయ్య మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ మంజుల చంద్రమౌళి మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి హరి చంద్ కాసన్నా నాయకులు పాండు గోపాల్ రవి రాజు బాబా రమేష్ మల్లేష్ పవన్ అంజి శ్రీకాంత్ శ్రీను మోబిన్ హంజెద్ వెంకటేష్ వినోద్ రవికుమార్ సుమన్ హెచ్ ఆర్ మహేష్ శ్రీకాంత్ కృష్ణ గోపాల్ సుమన్ రాజశేఖర్ రాములు సురేష్ ధర్మ కోటేయా జంగయ్య సురేష్ వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆమనగల్ పట్టణంలో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం: విశ్రాంతి ఉద్యోగ సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి

తొలి అడుగు, అమనగల్, డిసెంబర్ 17: రంగారెడ్డి జిల్లా అమంగల్ పట్టణంలో విశ్రాంతి ఉద్యోగులు అమంగల్ సెక్టార్ తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ అమంగల్ ప్రాంగణంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం చాలా ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు రిటైర్డ్ ఆర్ జె డి పి లక్ష్మారెడ్డి మరియు స్థానిక అమంగల్ సీఐ ప్రమోద్ కుమార్ మండల విద్యాధికారి పాండు నాయక్ మరియు తెలంగాణ విశ్రాంతి పోలీస్ సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్ దేవేందర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య సామాజిక సేవ నాయకులు సాయిరాం మెడికల్ రాము పాల్గొని పెన్షనర్ల హక్కులు వారు సంక్షేమాలను వివరించినారు ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల భవన సముదాయమునకు స్థలము కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 75 సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల వారికి ఘనంగా సత్కరించినారు ఈ కార్యక్రమానికి సంధానకర్తగా సత్యనారాయణ వ్యవహరించినారు ఈ కార్యక్రమంలో వందమందికి పైగా రిటైర్డ్ ఉద్యోగస్తులు పెన్షనర్లు పాల్గొన్నారు మరియు అమంగల్ సెక్టార్ విశ్రాంతి ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు వి నారాయణ గౌడ్ భద్రయ్య యాదగిరి మహాలింగం ఆంజనేయులు శ్రీనివాస్ రెడ్డి విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# బంగారం ఆభరణాల వాడకం బాగానే పెరుగుతోంది..



తొలిఅడుగు డెస్క్ : బంగారం అంటే మహిళలకు ఎంతో మక్కువ. ప్రతి ఒక్కరూ పండుగలు, కుటుంబ శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. సాధ్యం కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరిస్తారు. కానీ, కొనేండ్లుగా బంగారం ఆభరణాల వినియోగం క్రమంగా వృద్ధి చెందుతోంది. దీనికి తోడు దేశీయంగా బంగారం దిగుమతిపై సుంకాల తగ్గింపు.. అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయంగా బంగారం ధరల్లో ఒడిదొడుకులు.. వినియోగదారుడి సెంటిమెంట్ బలోపేతం.. పెండ్లిండ్లూ పండుగల సీజన్ల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో బంగారం ఆభరణాల వినియోగం 14-18 శాతం పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బంగారం ఆభరణాల వినియోగం 18 శాతం వృద్ధి నమోదైంది.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అణిచివేత పాలన నశించాలి మాజీ జెడ్పిటిసి అనురాధ పత్యానాయక్

తొలి అడుగు, అమనగల్ మండల్ డిసెంబర్ 17: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో మున్సిపల్ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది . కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్,వస్పుల సాయిలు, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు, ఎనమల్ల రమేష్, గణేష్, శంకర్, పరమేష్, పంతునాయక్ , శివ తదితరులు పాల్గొన్నారు.



## అమంగల్ మండల్ మేడిగడ్డ తాండలో ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే:

– అమనగల్ మండల ఎంపీడీఓ
కుసుమ కుమారి



తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 17: రంగారెడ్డి జిల్లా అమంగల్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని అమనగల్లు మండల ఎంపీడీఓ కుసుమ.మాధురి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వేలో భాగంగా ఎంపీడీఓ కుసుమ. మాధురి. ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తు ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య .ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ రాథోడ్.మరియు మాజీ ఉపసర్పంచ్ మల్లేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఒక్క రోజే రూ.4.92 లక్షల కోట్ల సంపద ఆవిరి..!

తొలిఅడుగు డెస్క్ : దేశీయ స్టాక్ మార్కెట్లలో మంగళవారం ఒక్కరోజే రూ.4.92 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. మంగళవారం వరుసగా రెండో రోజు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టపోయాయి. మంగళవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30 1,064.12 పాయింట్ల పతనంతో 80,684.45 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 1,136.37 పాయింట్ల వరకూ నష్టపోయి 80,612.20 పాయింట్ల కనిష్టానికి పతనమైంది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,92,644 కోట్ల నష్టంతో రూ.4,55,13,913.24 కోట్లకు పడిపోయింది. బుధవారం యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం వెలువడనుండటంతో ఇండెక్సులు పతనం కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది. బీఎస్ఈ-30లోని బ్లూ చిప్ కంపెనీలన్నీ నష్టాలతో ముగిశాయి. భారతీ ఎయిర్ టెల్, ఇండస్ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఏషియన్ పెయింట్స్, లార్సెన్ అండ్ టర్బో, రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. యూరోపియన్ యూనియన్ మార్కెట్లలో అత్యధికం పతనంతో స్థిర పడ్డాయి. వాల్ స్ట్రీట్ మార్కెట్ సోమవారం లాభాలతో ముగిసింది. ఇదిలా ఉంటే, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు సోమవారం రూ.278.70 కోట్ల పెట్టుబడులు ఉపసంహరించారు.

## వీధి నాటకాలు పునరుజ్జీవం పొందేలా ప్రోత్సాహం అందిద్దాం...

– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాన్స్
– సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి :

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 17 : “బలబీమాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో” భాగంగా “సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా కళాకారులకు ఘన సత్కారం మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం, చౌదరిపల్లి గ్రామంలో... గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్న బలభీమాంజానేయ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాలయ ప్రాంగణంలో సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శనకు విచ్చేసి,కుటుంబ సమేతంగా నాటక ప్రదర్శనను తిలకించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాన్స్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ వీధి నాటకాలు పునరుజ్జీవం పొందాలని రోజురోజుకు అంతరిస్తున్న వీధి నాటకాలకు కొందరు కళాకారులు జీవం పోస్తున్నారని, భారతీయ సంస్కృతిసంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటకాలు ఉంటుండటంతో చాలా మంది వాటిని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారని,నేటి తరానికి చరిత్రను గుర్తు చేస్తూ,ఆనాటి ఆచారాలు సంప్రదాయాలను తెలియజేసేల వీధి నాటకాలను అందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,నేటి సమాజంలో టీవీ, సినిమాలు, సీరియళ్లపై మోజు పెరిగినా వీధి నాటకాలకు ఉండే క్రేజ్ మాత్రం తగ్గదని,వీధి నాటకాలు చరిత్రను గుర్తుచేస్తాయని చరిత్రను నేటి తరం యువతకు తెలియాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, మనం వంతు సహాయ సహకారాలు అందిస్తూ వీధి నాటకాలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు... ఇలాంటి ప్రదర్శనలతో లినేటి తరానికి చరిత్రను తెలియజేస్తున్న సందర్భంగా సంపూర్ణ రామాయణం నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులను పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో... ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ,ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి ,సతీష్ రెడ్డి ,రంజిత్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ముఖంద, భీమయ్య, చెన్నయ్య,అనంద్, యాదయ్య, తిరుపతయ్య, మహేందర్ ,హన్మంత్, కృష్ణయ్య, వెంకటయ్య, తుక్య నాయక్, రాజేందర్ ,పెంట్యా నాయక్, బీబ్యా నాయక్, రవీందర్, మాసయ్య, అనంతయ్య, పెంటయ్య మరియు గ్రామప్రజా ప్రతినిధులు,పండితులు తదితరులు పాల్గొన్నారు.



## కొలుముల దామోదర్ యాదవ్ సేవలు ఆదర్శం : కాంతకుమారి

తొలి వెలుగు న్యూస్ డిసెంబర్ 17 : ధర్మపురి నియోజకవర్గం, పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా సౌజన్యంతో శీతాకాల దృశ్య నిరుపేద వృద్ధులు, మహిళలకు ఉచిత దుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేపట్టగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి శ్రీ కాంత కుమారి విచ్చేయడం జరిగింది, అతిథులుగా ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లానాయక్ , ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,దేవి జనార్ధన్, పాల్గొనగా, సమావేశానికి వచ్చిన అందరికీ దుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేయడం జరిగింది, అనంతరం ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సతీమణి కాంతకుమారి మాట్లాడుతూ... కొలుముల దామోదర్ యాదవ్ సేవలు చేయడం ధర్మారం మండలానికి ఒక ఆదర్శం శీతాకాలానికి దుప్పట్లు వేసవి కాలానికి చలివేంద్రాలు వర్షాకాలానికి తాడిపత్రిలు గొడుగులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న కొలుముల దామోదర్ యాదవ్ ను వారి కుటుంబాన్ని ఆ భగవంతుని ఆశీర్వాదం సేవా కార్యక్రమాల పుణ్యఫలం ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం అని తెలిపారు, కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, జంగా మహేందర్, తుమ్మల తిరుపతి దేవి లావణ్య తుమ్మల రాజేశం తదితరులు పాల్గొన్నారు.






## పోకో నుంచి మరో ఎంట్రీ లెవల్ స్మార్ట్ ఫోన్ పోకో ఎం7 ప్రో 5జీ..




తొలిఅడుగు డెస్క్ : ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో తన పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.13,999 పలుకుతుంది. అత్యంత అందుబాటు ధరలో ఉన్న స్మార్ట్ ఫోన్ ఇదే. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీ డిస్ ప్లే, మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ, 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5110 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇందులో డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్ 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999 పలుకుతుంది. ఆలివ్ ట్విలైట్, లావెండర్ ఫ్రాస్ట్, లునార్ డస్ట్ పవర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ నెల 20 నుంచి ఫోన్ల అమ్మకాలు ప్రారంభం అవుతాయి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# గంగునాయుడుపాలెం - వెంకటపతిపాలెం సి.సి రోడ్ నిర్మాణం పూర్తి చేయాలి - కృష్ణం నాయుడు

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 17 : అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గంగు నాయుడుపాలెం గ్రామం నుండి వెంకటపతి పాలెం గ్రామముకు వెళ్ళు రాళ్లు తేలిపోయిన మెటల్ రోడ్డును సిమెంటు సీసీ రోడ్డు గా పూర్తిచేయాలని గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఎన్నోసార్లు తెలియపరిచిన వచ్చిన గ్రాంట్ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందువల్ల వారు పూర్తి చేయలేకపోయారు, ఈసారి అయినా ఉమ్మడి ప్రభుత్వం వచ్చినందుకు మా రెండు గ్రామాలకు పూర్తి సహకారాలు అందించి మెటల్ రోడ్డును సిమెంట్ సిసి రోడ్డు గా పూర్తిచేయాలని మా గ్రామ ప్రజలు అందరు తరపున పంచాయతీ పరిపాలన అధికారులను మండల అధికారులను, ఉమ్మడి కూటమి అధికారులను, జిల్లా పరిపాలన అధికారులను వేడుకుంటున్నాము, ఈ ప్రభుత్వంలో మాకు మేలు చేయాలని రోడ్డు పనులు పూర్తి చేయాలని మా గ్రామం నుండి ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులుగా కె.కృష్ణం నాయుడు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.



# మానవత్వం చాటుకున్న కలపాక పంచాయతీ పెద్దలు

- మృతిని కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ
- సర్పంచ్ కనకారావు చేతుల మీదుగా అందజేత



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 17 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవసత్తు పరవాడ మండలం కలపాక పంచాయతీ మరిసి వాని పాలెం గ్రామానికి చెందిన ఎర్రా శ్రీను(30)మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈయనకు రెండు వారాలు కిందట ( బుదవారం) కలపాక పంచాయతీకి చెందిన గ్రామ పెద్దలు ప్రజలు 55000 రూపాయలను సమకూర్చి స్థానిక సర్పంచ్ బొండా కనకారావు మరియు ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసి రావు చేతులమీదుగా మృతిని తల్లి ఎర్రా కొండమ్మకు అందజేసి మానవత్వం చాటుకున్న సంగతి కూడా విదతమే .. దీంట్లో భాగంగా ఆ నిరుపేద కుటుంబానికి గ్రామ పెద్దలు పెద్ద మనసు చేసుకొని నిత్యవసర సరుకులు సమకూర్చారు. ఈ నిత్యవసర సరుకులను సర్పంచ్ బొండా కనకారావు మరియు గ్రామ పెద్దలు చేతుల మీదుగా మృతిని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూపెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆర్థికపరంగా మృతిని ఎర్ర శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకున్న గ్రామ పెద్దలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గోకాడ జానకిరామ్, ఇందల రామా రావుగురువు , గంగిరెడ్ల మోహన్,ఎర్ర రమణ పూజారి, హేమంత్ నాగిరెడ్డి త్రినాధ్ , సాలాపు రమణోజి, బండా గోవిందా, నగిరెడ్డి అప్పారావు వార్డు నెంబర్, మళ్లీ కనకరాజు వార్డు నెంబర్ , సారిపల్లి నర్సింగరావు, సంజీవ నాయుడు, సాలపు సత్య రావు, ఎం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై శిక్షణ కార్యక్రమం



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 17 : పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో అందరూ భాగస్వాములు కావాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని శిక్షణ అబ్జర్వర్ పి. శ్రీనివాసరావు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం నాడు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలు సాధనలో భాగంగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శిక్షణ అబ్జర్వర్ పి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది చేపట్టవలసిన పలు ముఖ్యమైన అంశాలను వివరించారు. ప్రధానంగా పేదరిక నిర్మూలన, గుడ్ హెల్త్, క్లారిటీ విద్య, పరిశుభ్రమైన నీరు, గ్రీన్ ఎనర్జీ గ్రామస్థాయిలో ప్రజలకు శాంతి, న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అప్పుడే గ్రామ స్వరాజ్యం గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం ఎంపీడీవో శ్యాంసుందర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై రెండు రోజులపాటు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ చట్టం ఆర్టికల్ 73,74 ప్రకారం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజలను భాగస్వాములు చేయాలని కోరారు. మంచి సమాజం ఏర్పాటు కావాలంటే మంచి ప్రణాళికలతో గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ పై దృశ్యశ్రవణంలో 29 శాఖలకు సంబంధించి అంశాలను ఈవోపీఆర్డి ధర్మారావు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శిక్షణ అబ్జర్వర్ పి శ్రీనివాసరావు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఈ.ఒ.పి.ఆర్.డి ధర్మారావు, సూపరిండెంట్ రాంబాబు, ఎంఈఓ సాయి శైలజ, దివాకర్, ఐసిడిఎస్ పిఓ లలిత కుమారి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి సింహాద్రిని సందర్శించిన డిహెచ్ఆర్ అనిల్ కుమార్ జడ్లీ

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 17 : ఎన్టీపీసీ సింహాద్రి హెచ్ఓపి కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్టిపిసి సింహాద్రి సందర్శనకు విచ్చేసిన సందర్భంగా డైరెక్టర్ హెచ్ఆర్ అనిల్ కుమార్ జడ్లీ ని ఎన్టిపిసి సింహాద్రి ఐఎన్టియుసి అనుబంధ

యూనియన్ అయిన ఎన్ఎంయుఎస్ మర్యాదపూర్వకంగా కలిసి, మొదటిసారి డిహెచ్ఆర్ గా నియమితులైన తర్వాత వచ్చిన సందర్భాన ఎన్ఎంయుఎస్ యూనియన్ ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన ఇంట్రక్షన్ మీటింగ్ లో యూనియన్ వర్కుమెన్ సమస్యలను డిహెచ్ఆర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ముఖ్యంగా త్వరతగతిన నేషనల్ బీపర్టైట్ కమిట్ (ఎన్బిపి) మీటింగ్ ఏర్పాటు చేయమని అడగటం జరిగింది. ప్రాజెక్ట్ కి సంబంధించి ట్రావెల్ అలవెన్సు, ప్రమోషన్ సంబంధించిన సమస్యలను లేవనెత్తారు. ఈ మీటింగ్ లో అనిల్ కుమార్ జడ్లీ మాట్లాడుతూ ఎన్టిపిసి సంస్థ దిన దినాభివృద్ధి చెందుతూ దేశం లో ఒక ఉన్నత సంస్థ గా ఎదగడం మన అందరికి గర్వకారణం, ఇది సాధించటం లో కార్మికుల పాత్ర చాలా ముఖ్యం అని చెప్పారు. ఈ మీటింగ్ కి యూనియన్ తరపున జనరల్ సెక్రటరీ బొండా భీమ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజెపి లెనిన్, ఏ.గంగాధర రావు , ఎల్.సింహాద్రి నాయుడు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## నిర్వాసితుల సమస్యలను కేంద్రానికి వివరిస్తా - మోదిత్ కుమార్ సింగ్

తొలిఅడుగు, జీలుగుమిల్లి, డిసెంబర్-17 : నిర్వాసితుల సమస్యలను కేంద్రానికి నివేదిస్తానని జాతీయ మానిటరింగ్ కమిటీ అడ్వైజర్ మోదిత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం మండలంలోని పునరావాస కాలనీ టేకూరు ను జాతీయ మానిటరింగ్ కమిటీ అడ్వైజర్ మోదిత్ కుమార్ సింగ్ బృందం మంగళవారం పరిశీలించి నిర్వాసితులతో సమావేశమయ్యారు. జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల్లోని పలు కాలనీలను ఈ బృందం పరిశీలించింది. పునరావాస కాలనీలోని మౌలిక వసతులపై నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నష్టపరిహారం, ఇళ్ల నిర్మాణం పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందేలా కేంద్రానికి నివేదిక అందజేస్తామని వారు తెలిపారు. భవిష్యత్తులో నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. తమకు పూర్తిగా నష్టపరిహారం అందలేదని నిర్వాసితులు బృందమునకు తెలియజేశారు. తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వివాదంలో ఉన్న భూములను తమకు కట్టబెట్టారని తెలియజేశారు. నిర్వాసితులు పలు సమస్యలను బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఇరిగేషన్ ఉపసంచాలకులు రామ్ నాయక్, పోలవరం ప్రాజెక్టు ప్రధాన ఇంజనీర్ రాజేష్ కుమార్, డి డి ఎం రవి, జంగారెడ్డిగూడెం ఆర్డీవో వెంకటరమణ, ఇంచార్జ్ తహసిల్దార్ స్లీవ జోజి పాల్గొన్నారు.

## స్కోడా కార్లు ప్రియం




ముంబై, తొలిఅడుగు : స్కోడా కూడా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని, ఈ నూతన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన కైలాక్ మాడల్ ఈ పెంపు నుంచి మినహాయింపునిచ్చింది. దీంతో కుషక్, స్లావియా, సూపర్బ్, కొడిక్యూ మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. అలాగే జీప్, సిట్రోయిన్ మాడళ్ల ధరలను కూడా 2 శాతం పెంచుతున్నట్లు స్టెల్లాంటిస్ పేర్కొంది.

# మార్కెట్లకు ఫెడ్ గుబులు



ముంబై, తొలిఅడుగు : దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ వరుస నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్ష నేపథ్యంలో మదుపరులు ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే మెజారిటీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో మంగళవారం సూచీలకు భారీ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,064.12 పాయింట్లు లేదా 1.30 శాతం క్షీణించి 81వేల మార్కుకు దిగువన 80,684.45 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 1,136.37 పాయింట్లు పతనమైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 332.25 పాయింట్లు లేదా 1.35 శాతం పడిపోయి 24,336 వద్ద నిలిచింది. సోమవారం కూడా సెన్సెక్స్ 384.55 పాయింట్లు, నిఫ్టీ 100.05 పాయింట్లు దిగజారిన విషయం తెలిసిందే.

ఊగిసలాటలో..

క్రయవిక్రయాల నడుమ మదుపరులు ఊగిసలాటకు లోనయ్యారు. దీని వెనుకున్న కారణాలను విశ్లేషిస్తే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లు ద్రవ్యసమీక్షలు చేసి వడ్డీరేట్లపై నిర్ణయాలను ప్రకటించబోతున్నాయి. దీంతో స్టాక్, బాండ్ మార్కెట్లతోపాటు పెట్టుబడి తీరుతెన్నులు ప్రభావితం కానున్నాయి. గతంలో వడ్డీరేట్లను తగ్గించినప్పటికీ.. ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా ఇకపై వడ్డీరేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచవచ్చన్న అంచనాలు మదుపరులను భయపెడుతున్నాయి. కాగా, జపాన్, ఇంగ్లాండ్ బ్యాంకులు ఇప్పుడున్న వడ్డీరేట్లనే కొనసాగించే వీలుందంటున్నారు. మరోవైపు భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు అదేపనిగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, అంతర్జాతీయంగా మెజారిటీ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే కదలాడటం కూడా దెబ్బతీసింది. ఉదయం ఆరంభం నుంచే మార్కెట్లు నష్టాల్లో కదలాడాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రధాన షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. టెలికం సూచీ అత్యధికంగా 2.18 శాతం పడిపోయింది. 5 లక్షల కోట్లు ఆవిరి స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో దేశ, విదేశీ మదుపరుల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,92,644.06 కోట్లు తగ్గి రూ.4,55, 13,913.24 కోట్లకు క్షీణించింది. రెండు రోజుల్లో సుమారు 6 లక్షల కోట్లు ఆవిరైంది. నష్టాలకు ప్రధాన కారణాలు సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యసమీక్ష నిర్ణయాలపై భయాలు లాభాల స్వీకరణలో మదుపరులు తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి.

## అంబుజాలోకి సంఘీ, పెన్నా

Ambuja Cement

న్యూఢిల్లీ, తొలిఅడుగు : అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

విలీనం ఇలా..

ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలిపింది. కాగా, సంఘీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ పుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

గట్టి పోటీ

సంఘీ, పెన్నాల విలీనంతో ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌కు మార్కెట్‌లో ఉత్పత్తి, అమ్మకాలు, కార్యకలాపాల దృష్ట్యా గట్టి పోటీని ఇవ్వడానికి వీలవుతుందని కూడా అదానీ గ్రూప్ యోచిస్తున్నది. కాగా, 2022 సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ దాదాపు రూ.51,000 కోట్లతో అంబుజా సిమెంట్స్‌ను కొన్న సంగతి విదితమే. ఇక ఏసీసీ లిమిటెడ్‌లో అంబుజా సిమెంట్స్‌కు 51 శాతం వాటా ఉన్నది. రూ.31,000 కోట్లతో మరో 26 శాతం అదనపు వాటానూ కొనేందుకు సిద్ధమయ్యారు.

## టాప్ మేనేజ్మెంట్ పేరిట డీప్ ఫేక్ వీడియోలు.. నమ్మొద్దని కస్టమర్లకు ఎస్బీఐ హెచ్చరికలు..!

SBI

తొలిఅడుగు డెస్క్ : బ్యాంకు మేనేజ్‌మెంట్‌కు చెందిన వ్యక్తులవి అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలను నమ్మొద్దని ఎస్బీఐ కస్టమర్లను హెచ్చరించింది. ఆయా వీడియోల్లో పేర్కొన్న పథకాలతో బ్యాంకుకు గానీ, బ్యాంకు అధికారులకు గానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టాలంటూ సదరు వీడియోలో సలహాలు ఇస్తున్నారని, ఇటువంటి అసాధారణ, అవాస్తవమైన రాబడి ఇచ్చే హామీలను ఎస్బీఐ చేయబోదని పేర్కొంది. కనుక ఇటువంటి మోసపూరిత వీడియోల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ఎస్బీఐ పోస్ట్ పెట్టింది. భారీ రిటర్నులు లభిస్తాయంటూ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు రూపొందించిన వీడియోలు సోషల్ మీడియా వేదికలపై హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై స్పందించిన ఎస్బీఐ.. ఇవన్నీ నకిలీ వీడియోలని స్పష్టం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేసింది.